## సమావేశాలు వారం రోజులు!

>> వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం సభ్యులు అహ్మద్ బిన్ బలాలా, శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి హాజరయ్యారు. కాగా, 22ఏపై జ్యుడీషియల్ విచారణ చేయాలని బీజేపీ పట్టుపట్టింది, బిఏసి సమావేశంలో 25 అంశాలపై చర్చించాలని బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి కోరారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగానే బీఏసీ సమావేశాన్ని బహిష్కరించినట్లు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. మహిళా శాసన సభ్యుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన అనుచిత వైఖరికి, హోంమంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి చేయించిన దమనకాండకు నిరసనగానే బీఏసీ సమావేశాన్ని బహిష్కరించామని చెప్పారు. అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హెచ్చరించారు. ఆడబిడ్డలకు క్షమాపణ చెప్పే వరకు ఈ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తుతామని స్పష్టం చేశారు. తమ శాసన సభ్యులపై జరిగిన దాడిపై హైకోర్టును ఆశ్రయించామని కేటీఆర్ తెలిపారు. పోలీసులపై చర్యలు తీసుకోవాలని, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోర్టు చెప్పిందన్నారు.

శాసన సభ్యులను పోలీసులు అడ్డుకునే హక్కు లేదని స్పష్టం చేసిన హైకోర్టుకు ధన్యవాదాలు తెలిపారు. తమ దళిత ఎమ్మెల్యేల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించిన తీరుపై ఎస్సీ, ఎస్టీ కమిషన్ను కలిసి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. ఈ అంశాన్ని జాతీయ మానవ హక్కుల కమిషన్ దృష్టికి, నేషనల్ కమిషన్ ఫర్ విమెన్ దృష్టికి కూడా తీసుకెళ్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. మహిళా శాసన సభ్యులపై జరిగిన దాడికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగుతుందని తేల్చిచెప్పారు.

## వారం - వర్జ్యం

**08-09-2026, మంగళవారం**
**శ్రీ పరాభవ నామ సంవత్సరం,**
**శ్రావణం మాసం, దక్షిణాయణం,**
**వర్ష ఋతువు, కృష్ణపక్షం, పుబ్బ కార్తె,**
తి. ద్వాదశి మ.2.44. న. పుష్యమి సా.4.41
వ. తె.4.44 - ఉ.6.14
దు.ఉ.8.22 - ఉ.9.11
2) రా.11.11- రా.12.00
రాహు.ఉ.9.00-ఉ.10.30,
శుభ స. లేదు.

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభిస్తాయి. పనులలో విజయం సాధిస్తారు. ఆరోగ్య సమస్యల నుండి బయటపడతారు.

**వృషభం :** కొత్త మిత్రులతో పరిచయాలు. వస్తు, వస్త్రలాభాలు పొందుతారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**మిథునం :** కుటుంబ సభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు.

**కర్కాటకం :** పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఆర్థిక విషయాలు సంతృప్తినిస్తాయి. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు.

**సింహం :** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ముఖ్యవ్యవహారాలలో విజయం సాధిస్తారు. స్వల్ప ధనలాభం.

**కన్య :** దీర్ఘకాలిక ఋణాలు తీరుస్తారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. శ్రమకు తగిన ఫలితం పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల :** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు. గృహ నిర్మాణ ఆలోచనలు ముందుకు సాగవు.

**వృశ్చికం :** ఇంటా బయట అనుకూల వాతావరణం నెలకొంటుంది. కొత్త మిత్రుల కలిసి విలువైన సమాచారం అందుతుంది.

**ధనుస్సు :** దూరపు బంధువులను కలిసి ఉత్సాహంగా గడుపుతారు. ముఖ్యపనులలో విజయం సాధిస్తారు. వాహన సౌఖ్యం.

**మకరం :** పనుల్లో జాప్యం జరుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కుంభం :** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పనులలో ఏర్పడిన ఆటంకాలు కొంత వరకు తొలగుతాయి.

**మీనం :** కొత్త పనులకు శ్రీకారం చుట్టి సకాలంలో పూర్తి చేస్తారు. పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

-శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# తెలంగాణ ఆత్మకు గాయం

>>వచ్చాక ఇలా ఏ చట్టసభలలో చేయలేదని ఇది తెలంగాణకు చీకటి రోజుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభివర్ణించారు. "నాలుగుకోట్ల తెలంగాణ ప్రజలకు ఈనాడు అవమానం జరిగింది. ప్రతిపక్షనేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సభకు వచ్చి బేషర్తుగా క్షమాపణ చెప్పాలని జుగుప్సాకరమైన అభ్యంతర కరమైన పదాలతో స్పీకర్‌ను దూషించిన తాతా మధును డిస్మిస్ చేయాలని" ముఖ్యమంత్రి తీర్మానం ప్రతిపాదించారు. సభా సంప్రదాయాలను కాపాడాల్సిన బాధ్యత మనపై ఉంది సభలో ముఖ్యమంత్రి అయినా, శాసన సభ్యుడు అయిన స్పీకర్ కు సమానమే అలాంటి స్పీకర్ మనసు గాయపడేలా బిఆర్ఎస్ వ్యవహరించిందనీ ముఖ్యమంత్రి ఆవేదన చెందారు. ఇది వ్యక్తిగా గడ్డం ప్రసాద్ కుమార్‌కి జరిగిన ఘటన కాదు దళితులకు గిరిజనులకు అవమానంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. స్పీకర్ పదవి అనేది ఒక అత్యున్నత స్థానం సభాపతిని గౌరవించడం మన సంప్రదాయం అలాంటి స్పీకర్ పై సభ్య సమాజం తల వంచుకునేలా కొంత మంది మాట్లాడారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది సభకు జరిగిన అవమానంగా భావించి సభ్యులు దీనిపై చర్చ పెట్టారు ఇది సభ గౌరవానికి సంబంధించిన విషయం అని అన్నారు. భవిష్యత్ తరాలు మన నుంచి నేర్చుకునేలా మన వ్యవహార శైలి ఉండాలనీ అన్నారు. ఇది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు జరిగిన అవమానం తెలంగాణకు ఇది ఒక చీకటి రోజు ఇంత అనుచిత భాషతో దూషించడం ఇది క్షమించరాని నేరమనీ చెప్పారు. సభాపతిని, ఆయన కుటుంబ సభ్యులను అవమానించేలా మాట్లాడారు ఇది కేవలం దళితులకు జరిగిన అవమానం కాదు.. ఇది అందరికీ జరిగిన అవమానం అన్నారు. ప్రతిపక్షనేత క్షమాపణ చెప్పాలని సభా నాయకుడిగా డిమాండ్ చేస్తున్నా అని అన్నారు. కెసిఆర్ కూడా క్షమాపణ చెప్పి ఆ సభ్యుడితో రాజీనామా చేయించాలని డిమాండ్ చేస్తున్నా అలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడి సభ్యత్వం బర్తరఫ్ చేయాలని కోరుతున్నా అని సభలో రేవంత్‌రెడ్డి స్పీకర్‌కు సంఘీభావం ప్రకటించారు. బిఆర్ఎస్ నేతల అపవాదులను బిజెపి నేతలు ఎందుకు మోస్తున్నారని రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. స్వతంత్రభారత దేశంలో ఎన్నడూ ఇలాంటి సంఘటన జరగలేదని బిజెపి స్పీకర్‌పై బిఆర్ఎస్ చేసిన అనుచితవ్యాఖ్యలపై చర్చ జరపడానికి సహకరించాలని వెల్‌లోనుంచి వెనక్కి వచ్చి వారివారిస్థానాల్లో కూర్చోవాలని కోరారు. బిజెపి లేవనెత్తిన అంశాలపై కూలంకషంగా చర్చ జరిగాక సభ నిర్ణయం తీసుకుంటుందనీ హామి ఇచ్చారు. చర్చ జరగకుండా నిర్ణయం తీసుకోమనడం వారి చీకటి మిత్రులను కాపాడాలనే ప్రయత్నమే ఆరోపించారు. ఇదే సభలో కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్ళు, గనులు, ఖనిజ సంపదపై చర్చ జరిపి నిర్ణయం తీసుకొని సిబిఐ విచారణకు ఇచ్చామని గుర్తుచేశారు. 2006 నుంచి రాజ్యసభ మినహా స్థానిక సంస్థల నుంచి లోకసభవరకు నేను అనేక చట్టసభల్లో ప్రతినిధ్యం వహిస్తున్నానని సభఅధ్యక్షత వహించే ఎవరినైనా గౌరవించుకోవాలని ఆయన సూచించారు. పోలీసులు ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే ఫిర్యాదు చేస్తే వారిపై చర్యలు తీసుకొంటామని కానీ ఇక్కడ వాళ్ళు అభివృద్ధి సంక్షేమంపై చర్చ జరగకూడదని వచ్చారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# దాడికి బాధ్యత సిఎందే

>> ఉందని ఎద్దేవా చేశారు. స్పీకర్ ఆదేశాల మేరకే మిమ్మల్ని అడ్డుకుంటున్నాం అంటూ పోలీసులు తమను అడ్డుకున్నారని, దాడి చేశారని కేటీఆర్ తెలిపారు. కేవలం 1,000 రోజుల కాంగ్రెస్ పాలనలోని హామీల వైఫల్యాన్ని, పరిపాలనా వైఫల్యాన్ని సభలో ఎండగడతామనే భయంతోనే తమ పార్టీ ఎమ్మెల్యేలను అసెంబ్లీలోకి రాకుండా ప్రభుత్వం అడ్డుకున్నదని ఆరోపించారు. ఇందుకోసం పోలీసులతో దాడులు చేయించారని మండిపడ్డారు. ఏది కరెక్టో, ఏది కాదో నిర్ణయించేది పోలీసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీకి ఒక రూలు.. మాకొక రూలు ఉంటుందా? అని నిలదీశారు. దీనిపై స్పీకర్ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో స్పీకర్ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ గుర్తుచేశారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వనని గతంలో స్పీకర్ చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ.. ముఖ్యమంత్రి కూడా సభలోని ఇతర సభ్యుల మాదిరిగానే ఒక శాసన సభ్యుడేనని గుర్తించాలన్నారు. సభానాయకుడైనప్పటికీ ఆయనకు ప్రత్యేక అధికారాలు ఏమీ ఉండవనే ప్రాథమిక విషయాన్ని స్పీకర్ గుర్తించాలని సూచించారు. ప్రజల తరపున ప్రభుత్వాన్ని నిలదీయడం, ప్రభుత్వ అవినీతి, అరాచకాలను ప్రశ్నించడం కోసమే ప్రజా ప్రతిపక్షం ఉందని చెప్పారు. ప్రజలు తమకు ప్రతిపక్ష బాధ్యత అప్పగించారని, ఆ బాధ్యతను నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. అసెంబ్లీలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రిని పొగుడుతూ బాకాలు ఊదుకోవచ్చని, అది తమకు అవసరం లేదన్నారు. ప్రజల తరఫున గొంతు వినిపించడం, వారి సమస్యలు, ఆవేదన, బాధను సభ ద్వారా ప్రభుత్వానికి తెలియజేయడమే తమ బాధ్యత అని చెప్పారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో 1,000 రోజుల వైఫల్య పాలన, 420 గ్యారెంటీలు, హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారెంటీల అమలు వైఫల్యాలపై ప్రభుత్వాన్ని నిలదీయాలన్నదే తమ ఉద్దేశమని కేటీఆర్ తెలిపారు. అందుకే ఇంత దౌర్జన్యంగా, దుర్మార్గంగా, అరాచకంగా ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. మహిళా శాసన సభ్యులపై జరిగిన దాడికి ముమ్మాటికీ రేవంత్‌రెడ్డే కారణమని పునరుద్ఘాటించారు. ఈ దారుణానికి రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పే వరకు వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు.

శాసన సభ్యులకు జరిగిన అన్యాయాన్ని రాష్ట్రవ్యాప్తంగా మహిళలంతా గమనిస్తున్నారని అన్నారు. స్పీకర్ కూడా ప్రియాంకగాంధీకి ఒక రూలు, తమ మహిళా శాసన సభ్యులకు మరో రూలు ఉంటుందా అన్నది స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే స్పీకర్ పదవిని అడ్డం పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేస్తున్నదని విమర్శించారు. మహిళా నేతలపై దాడి చేసి దాని నుంచి తప్పించుకోవడానికి ఎమ్మెల్సీ తాతా మధుకు అనని మాటలను ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. అయినప్పటికీ స్పీకర్‌కు మనస్తాపం కలిగితే తాను అనని మాటకు కూడా విచారం వ్యక్తం చేశానని చెప్పారు. ఈ అంశంలో ఇక చెప్పాల్సింది ఏమీ లేదన్నారు. అయితే మహిళా శాసన సభ్యులపై దాడి చేయించిన ముఖ్యమంత్రి సభలో క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసన సభ్యులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సభ సాఫీగా నడవాలన్నదే తమ ఉద్దేశమని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై విస్తృతంగా చర్చ జరగాలని, నెల రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలన్నదే తమ ఆకాంక్ష అని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తమను సభలోకి రాకుండా అడ్డుకున్నదని ఆరోపించారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి, జగదీశ్రెడ్డి, శంభీపూర్ రాజు, డాక్టర్ సంజయ్‌తో పాటు తనను, హరీశ్‌రావును కూడా పోలీసులు గాయపరుస్తూ, ఈడ్చుకుంటూ వెళ్లారని తెలిపారు. రేవంత్‌రెడ్డి దయ్యాలువేదాలు వల్లించినట్టుగా నీతులుచెబుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.

# అక్టోబరు 7 దాకా 'సర్' పొడిగింపు

>> కేంద్ర ఎన్నికల సంఘానికి వేర్వేరుగా లేఖలు రాశారు. వారి విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణనలోకి తీసుకున్న ఎన్నికల సంఘం, గడువును మరోసారి పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం పరిస్థితుల్లో ఓటర్లు, అధికారులకు ఇదో పెద్ద ఊరటగా భావించాలి. తెలంగాణలో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) మొదటి నుంచి గందరగోళంగా ఉంది. ఎన్యూమరేషన్ సమయంలోనే అనేక ఇబ్బందులు తలెత్తగా, ప్రస్తుతం నోటీసుల ప్రక్రియ కూడా అలానే సాగుతోంది. బీఎల్‌వోల అవగాహన లోపం, నిరక్ష్య్ం అనేక చోట్ల కనిపిస్తోంది. దీంతో అభ్యంతరాలు, క్లెయిమ్‌ల స్వీకరణ కూడా మందకొడిగా సాగుతోంది. ఇంటింటికి వెళ్లి ఓటర్లకు నోటీసులు అందించాలని ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇస్తున్నా, క్షేత్రస్థాయి సిబ్బంది మాత్రం, కొన్ని చోట్ల నోటీసులు నేరుగా అందిస్తూ, మరికొన్ని చోట్ల ఫోన్ చేసి నోటీసులు తీసుకెళ్లాలని చెబుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. దీనికి తోడు ప్రజల్లోను అవగాహన లోపం కనిపిస్తోంది. కొన్ని చోట్ల భారీగా నోటీసులు జారీ చేసింది. చాలా తక్కువ మంది మాత్రమే హియరింగ్‌కు హాజరవుతున్నారు. తెలంగాణలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సోమవారం సమీక్ష నిర్వహించారు. అదనపు ప్రధాన ఎన్నికల అధికారి డా. వాసం వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈఓ జి.ఎస్. చారితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిహెచ్‌ఎంసీ కమిషనర్, హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల జిల్లా ఎన్నికల అధికారులు, ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు పాల్గొన్నారు.



గౌహతిలోని ప్రాథమిక విద్యా శాఖ డైరెక్టరేట్ కార్యాలయం ముందు సోమవారం ఆందోళన చేస్తున్న అసోం ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం నాయకులు, సభ్యులు

# ఎమ్మెల్యేల అరెస్టు.. తోపులాట

>> టీ షర్టులు ధరించారు. టి షర్టుపై ప్రభుత్వ హామీలను ప్రశ్నిస్తూ నినాదాలు రాసివున్నాయి. అందరు ఒక్కసారిగా అసెంబ్లీలోకి వెళ్లేందుకు య త్నించగా అక్కడే వున్న పోలీసులు వారిని అడ్డుకున్నారు. నల్లటి టి షర్టులను ధరించిన వారిని అసెంబ్లీలోకి అనుమతించబోమని, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నుంచి తమకు ఆదేశాలు వున్నాయని ఖైరతాబాద్ జోన్ డిసిపి శిల్పవల్లి తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులకు బిఆర్ఎస్ ఎంఎల్ఎలకు కొద్దిసేపు వాగ్వివాదం జరిగింది. తాము ఎంఎల్ఎలమని అసెంబ్లీ సమావేశాలకు వెళతామని, తమను ఎవరూ అడ్డుకో లేరని బిఆర్ఎస్ ఎంఎల్ఎలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పోలీసులు కూడా బిఆర్ఎస్ ఎంఎల్ఎలను నిలువరించడంతో పాటు నల్ల టీ షర్టులతో లోపలికి అనుమతించబోమని తేల్చిచెప్పడంతో ఒక్కసారిగా



సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యేలు సబిత, సునీత

ఇరువర్గాల మధ్య తోపులాట జరిగింది. దీంతో హరీష్ రావు, వివేకానంద స హా మరో ఇద్దరు ఎంఎల్ఎలు తమ టీ షర్టులను తీసివేసి బనీయన్లతో అసెంబ్లీ లోపలికి వెళ్లేందుకు యత్నించగా పోలీసులు వారిని బలవంతం గా అడ్డుకున్నారు. ఈ సమయంలో మహిళా ఎంఎల్ఎలు సునితా లక్ష్మారెడ్డి, సబితా రెడ్డి, కోవ లక్ష్మీలు సైతం తమ సహచర ఎంఎల్ఎలకు స ంఘీబావంగా ముందుకు కదిలారు. పోలీసులు అందరు ఎంఎల్ఎలను బలవంతంగా అడ్డుకోవడంతో తొక్కిసలాట జరిగింది. బిఆర్ఎస్ ఎంఎల్ ఎలను నిలువరించేందుకు పెద్ద సంఖ్యలో పోలీసు బలగాలు అక్కడికి చేరుకుని హరీష్ రావు, వివేకానంద సహా ఇతర ఎంఎల్ఎలను బలవంత ంగా అరెస్టు చేశారు. ఈ సమయలో జగదీష్ రెడ్డి, సంజయ్‌లు కిందపడిపోగా వారికి స్వల్పంగా గాయాలయ్యాయి. సునితా లక్ష్మారెడ్డి, సబి తా రెడ్డిలతో మహిళా పోలీసులు గొడవకు దిగారు. ఈ సమయంలో వారిని కూడా వాహనంలో తరలించారు. కాగా పోలీసులు తన చీర పట్టు కుని లాగారని సునితా లక్ష్మారెడ్డి కంటతడి పెట్టగా తన జుట్టు పట్టుకుని లాగారని సబితా రెడ్డి ఆవేదన చెందారు. తమను కిందపడవేసి తొక్కా రని మహిళా ఎంఎల్ఎలు మీడియాకు తెలిపారు. అనంతరం బిఆర్ఎస్ ఎంఎల్ఎలను గోషామహల్ పోలీసు స్టేషన్‌కు తరలించగా తొక్కిసలాట లో గాయపడ్డ జగదీష్ రెడ్డి, సంజయ్‌లు నిమ్స్‌లో చికిత్స కోసం చేరారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు కెటిఆర్ మాట్లాడుతూ తా ము శాంతియుతంగా నిరసన తెలిపేందుకు నల్ల టి షర్టులను ధరించి వచ్చామని, అయితే పోలీసులు కావాలని తమను బలవంతంగా అరెస్టు చేయడంతో పాటు అవమానకరంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. పార్లమెంట్‌లో కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు నల్ల టి షర్టులు ధరించి వెళితే లేని తప్పు తాము అసెంబ్లీకి వస్తే తప్పు ఎలా అవుతుందని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ దమనకాండపై తా ము కడవరకు పోరాడుతామని ఆయన తెలిపారు. హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన అంతా మోసమని, దీనిపై నిజాలు చెప్పేందుకు తాము వాస్తవాలు రాసుకుని టి షర్టులు ధరించి రాగా తమను అన్యాయంగా అడ్డుకున్నారని విమర్శించారు. మహిళా ఎం ఎల్ఎల పట్ల అవమానకరంగా ప్రవర్తించారని ఆయన తెలిపారు. తమతో ఇలా ప్రవర్తించిన పోలీసులను వదలబోమని ఆయన హెచ్చరించారు. పోలీసులు వాస్తవ దృష్టితో వ్యవహరించి విధులు నిర్వహించాలని ఆయన కోరారు.

**తాము ఎవరితోనూ దురుసుగా ప్రవర్తించలేదు... డిసిపి శిల్పవల్లి వెల్లడి**

ఇదిలావుండగా తమతో పోలీసులు దురుసుగా ప్రవర్తించారని, మహిళా ఎంఎల్ఎల పట్ల అవమానకరంగా వ్యవహరించారని బిఆర్ఎస్ ఎంఎల్ ఎలు చేసిన ఆరోపణలను ఖైరతాబాద్ జోన్ డిసిపి శిల్పవల్లి ఖండించారు. నల్ల టి షర్టులతో వచ్చిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలను అరెస్టు చేసిన త రువాత ఆమె మీడియాతో మాట్లాడారు. పోలీసులు తమ విధులను నిర్వహించారని, ఎవరితో తమకు శతృత్వం లేదని ఆమె తెలిపారు. స్పీకర్ ఆదేశాల మేరకు తాము నల్ల టి షర్టులు ధరించిన ఎంఎల్ఎలను అనుమతించలేదని, అయితే వారు తమ పట్ల దురుసుగా ప్రవర్తించారని, ఆం క్షలను లెక్కచేయకుండా అసెంబ్లీ లోపలికి వెళ్లేందుకు యత్నించడం వల్లే అరెస్టు చేయాల్సి వచ్చిందని డిసిపి తెలిపారు. మహిళా ఎంఎల్ఎల తో తాము అవమానకరంగా ప్రవర్తించలేదని, ఇదంతా అవాస్తమని ఆమె వెల్లడించారు.

**హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్...వివరాలు ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశం**

కాగా అసెంబ్లీ వద్ద బిఆర్ఎస్ ఎంఎల్ఎలను పోలీసులు అడ్డుకోవడం, ఈ సందర్భంగా జరిగిన తొక్కిసలాట ఘటనపై ఆ పార్టీ నాయకుడు తలసాని శ్రీనివాస యాదవ్ హైకోర్టులో లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. తమ పార్టీ ఎంఎల్ఎలను పోలీసులు అసెంబ్లీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని, మహిళా ఎంఎల్ఎలతో అవమానకరంగా ప్రవర్తించారని శ్రీనివాస యాదవ్ ఈ పిటిషన్‌లో తెలిపారు. దీనిపై విచారించిన హై కోర్టు బిఆర్ఎస్ ఎంఎల్ఎలను అసెంబ్లీలోకి వెళ్లేందుకు అనుమతించాలని పోలీసులను ఆదేశించింది.

వారిని అడ్డుకోవద్దని కోరింది. ఇదే సమయ ంలో ఎంఎల్ఎలపై దాడిచేసిన వారిపై, మహిళా ఎంఎల్ఎలతో దురుసుగా ప్రవర్తించిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని పేర్కొంది. దీనిపై పూర్తి వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని డిజిపి ఆనంద్‌ను ఆదేశించింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# స్పీకర్‌పై దుషణలు చాలా దారుణం

>> దళితవర్గాలు, బిసిలపై గౌరవంలేదని స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు ఖండించాలని కోరారు. స్పీకర్‌ను పరుషపదాలతో దూషించడం దేశంలో ఎక్కడ జరగలేదని ఆవేదన చెందారు. రూల్ ప్రొసిజర్, కండక్టాఫ్ బిజినెస్ ఆధారంగా నియమ నిబంధనల ప్రకారం సభ నడుపుతామని బిఏసిలో సలహా సూచనలు ఇవ్వాలని 22ఎపై ప్రభుత్వం చర్చకు సిద్ధంగా ఉందనిఆయన తెలిపారు. సంక్షేమశాఖ మంత్రి అడ్లూరిలక్ష్మన్ మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి పార్టీలు రెండు దళిత వ్యతిరేకపార్టీలని అన్నారు. ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే పాల్గొన్నవేదికను వాళ్ళు శుద్దిచేస్తే వీళ్ళు దళిత స్పీకర్‌ను బూతులతో దూషించారని ఆపాదించారు. తాతమధును సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాని డిమాండ్ చేశారు. రవాణశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ శాసనసభలో స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలపై చర్చ జగకుండా బయటనుంచి బిఆర్ఎస్ ఆడిస్తోందని లోపల బిజెపి ఆడుతోందని విమర్శించారు. బిజెపి మనువాదపార్టీ అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ బాషను బిజెపి ఎండార్స్ చేస్తుందా అని ఆయన సభ్యులను ప్రశ్నించారు. బిజెపి శాసనసభ పక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సభ్యుడిని శాశ్వతంగా బర్తరఫ్ చేయాలని తిరిగి ఏ చట్టసభల్లో ప్రాతినిధ్యం లేకుండా చేయాలని కోరారు. స్పీకర్‌ను గౌరవించుకోవాలి ఆయన పట్ల అమర్యాద మాట్లాడటం ప్రజాస్వామ్యంకు తీరని మచ్చ అని అన్నారు. ప్రతిపక్షనేత కూడా సభకు వచ్చి క్షమాపణ చెప్పాలని ఆయన హితవు చెప్పారు. స్పీకర్‌పై వ్యాఖ్యలు ఖండించారు. విప్ వేముల వీరేశం మాట్లాడుతూ కెసిఆర్‌ఫాం హౌజ్ ముందు వేలాది మందితో చావుడప్పుకొట్టించి దళితుల ఆత్మగౌరవం చాటుతామని హెచ్చరించారు. "అమ్మను, ఆలిని తిడితే చినబోయి కూసోకు మల్లన్న సింహమై లేవు మల్లన్న" అని గద్దర్ అన్నట్లు దళితులు స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలపై బిఆర్ఎస్‌ను ఎండగట్టాలని కోరారు. బిఆర్ఎస్ దొంగతంన దోడిపి బయటకు వస్తదని చర్చజరగకుండా మిమ్మల్ని అవమాన పరిచారని వేముల వీరేశం అన్నారు. చిక్కుడు వంశీ కృష్ణ మాట్లాడుతూ కౌశిక్‌రెడ్డి, తాతమధులపై చర్యతీసుకోవాలని అన్నారు. బిఆర్ఎస్ (రెబల్) ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కెసిఆర్‌కు దళితులపై ప్రేమలేదని ప్రస్తుత డిప్యూటీ సిఎంకు ఆనాడు ప్రతిపక్షహోదా లేకుండా ఉద్దేశ్యపూర్వకంగా చేశారని అరోపించారు. ప్రతిపక్షనేతగా జీతభత్యాలు తీసుకొని ప్రోటోకాల్ అనుభవిస్తూ కెసిఆర్ ఫాంహౌజ్‌లో ఉంటున్నారని దళితుడైన స్పీకర్ ముందు లేచి నిలుచోవండం ఇష్టంలేకనే సభకు రావడంలేది ఆరోపించారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు కొంత మంది పోలీసులపై విరుచుకుపడటం చొక్కాలు విప్పి ఎగరవేవయడం వీధిరౌడిల్లా వ్యవహరించడం సిగ్గుచేటని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ 2016 నుంచి దళిత వ్యతిరేకంగా బిఆర్ఎస్ పాలనలో జరిగిన సంఘటనలు వివరించారు. భయం భక్తి సంస్కారం బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు లేదని మీనమేషాలు లెక్కించడకుండా స్పీకర్‌పై దుర్భాషలాడిన ఆపార్టీనేతలపై వెంటనే చర్యలుతీసుకోవాలని కోరారు. మంత్రి వివేక్ మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ప్రభుత్వ విప్ యెన్నంశ్రీనివాసరెడ్డి, బీర్ల అయిలయ్య, నాగరాజు, వినోద్‌లు పాయలశంకర్‌లు మాట్లాడుతూ ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటి కేసుతోపాటు భారతీయ న్యాయస్మృతి 196,197 వర్తింపచేయాలని కోరారు.

# మధును సస్పెండ్ చేయాలి

>> కుల వివక్షకు తావులేదన్నారు. ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ఘటనపై స్పందించి, ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలను ఖండించడంతో పాటు దళిత సమాజానికి, స్పీకర్‌కు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. శాసన వ్యవస్థ ప్రతిష్టను కాపాడేందుకు అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. గాంధీ భవన్ వద్ద బిఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు, ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోదగ్ధం చేసిన చేశారు. దళిత స్పీకర్ పై అనుచిన వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే బర్తరఫ్ చేయాలని చామల కిరణ్‌కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. టిపిసిసి సీనియర్ నాయకులు దేవని సతీష్‌మాదిగా వెయ్యి డప్పులతో కెసిఆర్ ఫాం హౌజ్ ముట్టడిస్తామని దళితులకు అగ్రకుల దొరహంకారానికి జరుగుతున్న యుద్ధం అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అధికారప్రతినిధి గౌరుసతీష్ మాట్లాడుతూ తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బిఆర్ఎస్ పార్టీ తక్షణమే స్పందించాలని, ఆయనపై పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకోవాలని గౌరి సతీష్ డిమాండ్ చేశారు. అవసరమైతే ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవడంతో పాటు, పార్టీ నుంచి కూడా బహిష్కరించాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశారు. మాజీ ఎంఎల్‌ఏ, మాజీ సీఎల్పీ సెక్రటరీఎం. కోదండరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బిఆర్ఎస్ ఎమెల్సీ తాత మధు చేసిన కామెంట్స్ బాధాకరమన్నారు మాజీ ఎంఎల్‌ఏ, మాజీ సీఎల్పీ సెక్రటరీ కోదండరెడ్డి. దేశ చరిత్రలో ఏ చట్టసభల్లో కూడా ఇలాంటి ఘటనలు జరగలేదన్నారు. వెంటనే తాత మధును శాసన మండలి సభ్యత్వం నుండి తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్న.. పదేళ్ల కాలంలో ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని, ప్రతిపక్షాలకు కూడా కనీసం గౌరవం ఇవ్వలేదని గుర్తుచేశారు. ప్రజా సమస్యలపై అప్పటి ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వడానికి కూడా నాలాంటి సీనియర్ లీడర్లకు సైతం అవకాశం ఇవ్వ లేదని కోదండరెడ్డి గుర్తుచేశారు. అంతేకాదు గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించినందుకు కాంగ్రెస్ ఎంఎల్‌ఏ లుగా ఉన్న సంపత్ కుమార్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలను సస్పెండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

# తాగునీరే మాకు ముఖ్యం

>> ఉన్న నాగార్జునసాగర్ వద్ద నీరు అవసరమని తెలిపింది. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం జరిగిండే సాగర్ నీటి అవసరాలు తీర్చడానికి అని, దీని కోసం శ్రీశైలం లో జల విద్యుదుత్పత్తి చేసి నీటిని సాగర్కి పంపించాల్సిన అవసరం ఉందని తెలిపింది. మరోవైపు, శ్రీశైలం జలాశయం బ్యాక్‌వాటర్స్ వద్ద ఉన్న పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ తన వాటాకు మించి నీటిని తరలిస్తోందని తెలంగాణ గుర్తు చేసింది .పోతిరెడ్డిపాడు ద్వారా 34 టిఎంసి ల నీటిని తరలించేందుకు అనుమతి ఉండగా, ఆంధ్ర ఇప్పటికే 30 టిఎంసిలను తరలించిందని తెలంగాణ కేంద్రజలసంఘం కి వివరించింది. తరలించిన నీటిలో తాగునీటి అవసరాల కోసం కేటాయించిన పరిమితిని ఎపి ఇప్పటికే దాటిందని, తెలంగాణపై వేలెత్తి చూపే ముందు ఆంధ్రప్రదేశ్ ముందుగా పోతిరెడ్డిపాడు వద్ద అదనంగా నీటిని తరలించడం ఆపాలని సమావేశంలో తెలంగాణ అధికారులు ఎపి అధికారులకు సూచించినట్లు తెలిసింది.

గోదావరి కావేరి నదుల అనుసంధాన ప్రాజెక్టు అంశంపై కూడా ఈ సమావేశంలో కొంత స్పష్టత వచ్చింది; ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రణాళికను (బ్లూప్రింట్) తామే రూపొందిస్తామని సిడబ్ల్యుసి తెలంగాణ ఎపి లకు స్పష్టం చేసింది. గోదావరి నీటిని కావేరికి తరలించేందుకు తెలంగాణలోని సమ్మక్క సాగర్ బ్యారేజీని "ఆఫ్‌టేక్ పాయింట్" (నీటిని మళ్లించే కేంద్రం)గా ఎంపిక చేసే అవకాశం ఉంది. అయితే, ఆంధ్రప్రదేశ్ తన పోలవరం ప్రాజెక్టును ఆఫ్‌టేక్ పాయింట్‌గా చేయాలని పట్టుబడుతుండటంతో దీనిపై కొన్ని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

గోదావరి నదిలో నీటి లభ్యతను తిరిగి అంచనా వేయాలని ఆంధ్రప్రదేశ్ కోరగా, తెలంగాణ ఆ ప్రతిపాదనను వ్యతిరేకించింది; అలాగే, ప్రస్తుతం ఉన్న నీటి కేటాయింపులు పంపిణీ ఒప్పందాలే కొనసాగాలని కేంద్ర జల సంఘం కు తెలియజేసింది. దీనిపై స్పందించిన సిడబ్ల్యుసి , తమకు ఏవైనా సందేహాలు ఉంటే వాటిని మా దృష్టికి తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది.

# నేను స్పీకర్‌ను దూషించలేదు.. నా మాటలను కాంగ్రెస్ వక్రీకరిస్తోంది: ఎమ్మెల్సీ తాత మధు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు7:** అసెంబ్లీ స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి బర్తరఫ్ చేయాలంటూ కాంగ్రెస్ దళిత ఎమ్మెల్యేలు డిమాండ్ చేస్తున్నారు. మధు చేసిన వ్యాఖ్యలు సరికాదంటూ అధికార పార్టీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో తాతా మధు మాట్లాడుతూ... శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఉద్దేశించి తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని, స్పీకర్ స్థానమంటే తనకు అపారమైన గౌరవం ఉందని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంలో తనపై కాంగ్రెస్ పార్టీ కావాలనే దుష్ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అసెంబ్లీ గేటు వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల, ప్రజాప్రతినిధుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, తన ప్యాంటు లాగి గొంతు నొక్కేందుకు యత్నించిన పోలీసు అధికారులపై మాత్రమే తాను ఆగ్రహం వ్యక్తం చేశానని, తీవ్ర అసహనంతో అన్న మాటలను స్పీకర్‌కు ఆపాదిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

అసెంబ్లీ వేదికగా ప్రజా సమస్యలపై చర్చించే ధైర్యం, చేతకానితనంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇటువంటి తప్పుడు ఆరోపణలకు తెరతీసిందని తాతా మధు విమర్శించారు. "పోలీసుల అక్రమాలను ప్రశ్నిస్తే.. దాన్ని స్పీకర్‌ను అవమానించినట్లు చిత్రీకరిస్తూ కాంగ్రెస్ నేతలు శవరాజకీయాలు చేస్తున్నారు. కాంగ్రెస్ నేతల డిమాండ్లకు భయపడేది లేదు" అని తేల్చిచెప్పారు.

# అసెంబ్లీ ఎదుట హంగామా సృష్టించిన ఇద్దరిపై కేసు నమోదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు7:** అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సోమవారం మధ్యాహ్నం తర్వాత పోలీసులపై తిరగబడి హంగామా సృష్టించిన ఇద్దరిపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందులో పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన హేమచంద్ర, పోలీసు జీపుపై ఎక్కి అద్దాలు ధ్వంసం చేసిన బిజెపి కార్యకర్త గణేష్ ఉన్నారు. వీరిద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

